కురిసిన వర్షం..మురిసిన జనం

వర్షంలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

అబిడ్స్, ఏప్రిల్ 20 : గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత పెరిగి పోవడంతో శనివారం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది. వేసవి కాలం ఆరంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు వర్షాలు కురియక పోవ డంతో ఎండల తీవ్రత పెరిగి పోయింది. దీంతో ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. కాగా శనివారం ఉదయం వర్షం కురియడంతో ఎండ తీవ్రత బాగా తగ్గింది. శుక్రవారం వరకు 40 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకు ఉన్న ఉష్ణోగ్రత శనివారం 33 నుంచి 34 డిగ్రీల వరకు తగ్గడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

గోల్కొండ మహిళా కళాశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్

కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు శనివారం సంబంధిత ప్రతినిధి బృందం ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను కళాశాలలో ప్రిన్సిపాల్ కపిలవాయి శ్రీనివాసరాజుకు అందించారు. సామాజి కంగా వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా మైనార్టీ మహిళల విద్యాసాధికారతకు కళాశాల బృందం చేస్తున్న కృషికి గాను ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. – మెహిదీపట్నం ఏప్రిల్ 20

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

● మాజీ హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ప్రారంభించిన మాజీ హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

మెహిదీపట్నం ఏప్రిల్ 20 : లోక్‌సభ ఎన్నికలలో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ గెలుపు నకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని మాజీ హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. శనివారం నాంపల్లి నియోజకవర్గానికి సంబం ధించిన ప్రచార రథాలను మహమూద్ అలీ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు సి. సంజయ్‌తో పాటు వివిధ డివిజన్ల అధ్య క్షులు చెన్నబత్తి లక్ష్మీనారాయణ, అహ్మద్ అలీ, నాయకులు పాల్గొన్నారు. నాంపల్లి నుంచి బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీని తీసుకురావాలని మహ మూద్ అలీ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

మనుషుల ప్రాణాలను కాపాడేందుకు మాక్‌డ్రిల్‌లు దోహదం

గ్యాస్ సిలిండర్ మంటలను ఎలా ఆర్పాలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది, చిత్రంలో ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డా క్టర్ బి.నాగేందర్ ఉన్నారు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 20: అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాక్‌డ్రిల్‌లు మనుషుల ప్రాణాలను కాపాడేం దుకు ఎంతగానో దోహదం చేస్తాయని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. ఈ మేరకు గౌలిగూడ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో దవాఖాన ఆవరణలోని ఫైర్ స్టేషన్ ఔట్ పోస్ట్ వద్ద ఫైర్ సేఫ్టీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక శాఖ అధికారులు, సిబ్బంది వివిధ రకాల పదార్థాలతో కూడిన మాక్ డ్రిల్‌ను ప్రదర్శించారు. అంతే కాకుండా అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి ప్రజలను ఏ విధంగా తరలించాలో మాక్ డ్రిల్‌తో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో-1 డాక్టర్ శేషాద్రి, డిప్యూటీ సీఎస్ ఆర్ ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, సీఏఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ రఫీ, డాక్టర్ అనూరాధ, డాక్టర్ కవిత, డాక్టర్ సుష్మ, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ సుమయ్య, గౌలిగూడ ఇన్‌చార్జి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మహ్మద్ ముస్తఫా, ఏజీహెచ్ ఔట్‌పోస్ట్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నంది ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సంఘం ఎన్నికలను నిలిపివేయాలి

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 20 : ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం(టీజీడీఏ) ఎన్నికలను తక్షణమే నిలిపి వేయాలని టీజీడీఏ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ వొలిగి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కోఠిలోని డీఎంఈ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో టీజీడీఏ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాగా 2010లో నిర్వహించిన మెంబర్స్ లిస్టుతో ఎన్నికలు నిర్వహించడం సరికాదని, రాష్ట్రంలో ప్రస్తుత సభ్యత్వ నమోదు చేస్తే పదివేల మంది ఓటర్లుగా నమోదు అవుతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్‌లో సాధారణ బదిలీలు చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు జూన్ వరకు ఆగడం ద్వారా బదిలీలు పూర్తవడంతో పాటు ఎన్నికల కోడ్ ముగుస్తుందని అన్నారు. ఈ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆయన వివరించారు.

నకిలీ వైద్యుడు అరెస్ట్ ..

● చికిత్సల పేరుతో పేషంట్లకు కుచ్చుటోపీ

నిందితుడు అస్లంషఫీసయ్యద్

చార్మినార్,ఎప్రిల్ 20 : వెంట్రుకలు ఒత్తుగా పెరగాలా ? చింతించాల్సిన పనిలేదు ఒక్క సిటింగ్‌తో మీ జుట్టూ ఒత్తు పెరుగుతుందంటూ అ మాయక ప్రజలను మోసం చేస్తూ తప్పించుకుంటూ తిరుగుతున్న ఓ నకిలీ డాక్టర్‌ను దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్, కాలసత్తర్ పోలీసులు దాడులు నిర్వహించి ఆట కట్టించారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. హుస్సేనిఅలం పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నివసించే అస్లం షఫీ సయ్యద్ (41)గచ్చిబౌలి ప్రాంతం లో కొనసాగుతున్న రెడ్‌ఫైన్ హెయిర్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌లో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నా డు. స్థానికంగా మాత్రం తాను స్కిన్ అండ్ హెయిర్ ప్లాంటేషన్ ట్రీట్‌మెంట్ చేస్తుంటా నని ప్రచారం చేసుకుంటు న్నాడు. తన ప్రచారాన్ని విశ్వసించి వచ్చిన పలు వురు పేషంట్లకు చికిత్సలు సైతం అందించాడు. నకిలీ డాక్టర్‌పై సమాచారం అం దుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు కాలపత్తర్ పోలీసులతో కలిసి శనివారం మధ్యా హ్నం నిందితుడు నిర్వహిస్తున్న క్లినిక్‌పై దాడులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా చికిత్సలో వినియోగించే పలు రకాల ఔషదాలతోపాటు కొన్ని రకాల చికిత్సలకు వినియోగించే పరికరాలను సైతం స్వాదీనం చేసుకున్నారు. నిందితుని తదుపరి విచారణ నిమిత్తం టాస్క్‌ఫోర్స్ పోలీసులు కాలపత్తర్ పోలీసులకు అప్పగించారు.

కార్డన్ సెర్చ్ ..

న్యూ కిషన్‌నగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీపీ కిషన్‌కుమార్

మెహిదీపట్నం ఏప్రిల్ 20 : ప్రజలకు శాంతియుత జీవితాన్ని అందించడానికి నిరంతరం పోలీసులు కృషి చేస్తున్నారని ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ అన్నారు. శనివారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ కిషన్‌నగర్ ప్రాంతంలో సౌత్, వెస్ట్ డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రశాంత వాతావరణం అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా పత్రాలు సరిగాలేని 33 ద్విచక్రవాహనాలు, ఓ ఆటో, నలుగురు రౌడీషీటర్లను అదుపులోకి తీసుకున్నామని ఏసీపీ కిషన్‌కుమార్ తెలిపారు.

సామాజిక దృక్పథంతో సాహిత్యం రావాలి

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న విప్లవకవి నిఖిలేశ్వర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 20 : తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో కె. శాంతారావు రచించిన 'హోరు గాలి' కవితా సంపుటి ఆవిష్క రణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్లవకవి నిఖిలేశ్వర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తి కేంద్రంగా సాహిత్యం వస్తున్న తరుణంలో సామాజిక దృక్పథంతో సాహిత్యం రావాలని అన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్, నవ తెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు మోహనకృష్ణ, సలీమ, ఏబూసి నర్సింహ, మేరెడ్డి రేఖ పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

అభివాదం చేస్తున్న సునీల్‌జాదవ్ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 20 : తెలంగాణలో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నేష్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాదవ్ అన్నారు. శనివారం సాయంత్రం సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్‌ను నియమించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బేషద్, ఎండీ. కలీమ్, మద్దెల శ్రీనివాస్, సుధాకర్, మురళీధర్ దేశ్‌పాండే, విఠల్, నాయక్, బింగి రాములు, రామాచారి, వేణుగోపాల్, నరేశ్, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కల్చరల్ ఫెస్ట్

బుల్లి తెర నటి మాధవీరెడ్డిని ఉగాది పురస్కారంతో సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్, జైజవాన్, జైకిసాన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో జైజవాన్, జైకిసాన్ కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ చైర్మన్ లయన్ రమణారావు సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపార వేత్త వల్లూరి విజయ్‌కుమార్, చక్కిలం అసోసియేట్స్ అధినేత చక్కిలం సుధాకర్, విశిష్ట అతిథులుగా ప్రముఖ టీవీ నటీమణులు మాధవీరెడ్డి, ఊర్వశీ పటేల, నటులు కిరణ్, షేక్ ఫరీద్ బాబాసా హెబ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశానికి జవాన్లు, రైతులు రెండు కళ్ల లాంటివారని తెలిపారు. అనంతరం పలువురు నృత్య కారిణుల నృత్య ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. అనంతరం టీవీ నటి మాధవీరెడ్డిని ఉగాది పరస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ ఫౌండేషన్ చైర్మన్ లయన్ రమణారావు, లలితరావు, ఎస్.ఎస్ రాజు, పలువురు బుల్లి తెర నటులు, నాట్య గురువులు పాల్గొన్నారు.

మతం పేరుతో మజ్లిస్ విడదీయాలని చూస్తున్నది

కార్వాన్ నియోజకవర్గంలో ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్‌తో కలిసి ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి మాధవీలత

అబిడ్స్, ఏప్రిల్ 20 : మతం పేరుతో మజ్లిస్ పార్టీ ప్రజలను విడదీయాలని చూస్తున్నదని, మజ్లిస్‌ను చిత్తుగా ఓడించి బీజేపీకి పట్టం కట్టాలని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ప్రజలను కోరారు. కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో పార్టీ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్ సింగ్, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పాతబస్తీలో అభివృద్ధి అడుగంటి పోయిందని మజ్లిస్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని ప్రాంతాలలో డ్రైనేజీ, విద్యుత్, రోడ్ల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన నుగెలిపిస్తే హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని వాడ, వాడలా అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజల సమస్యలను రిష్కరించేందుకు పాటు పడ్తానని అన్నారు. మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, సునీల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలందరికీ మౌలిక సదుపాయలు

మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పాల్గొన్న ఆనంద్‌గౌడ్, నందకిశోర్, వినోద్‌యాదవ్ తదితరులు

కాచిగూడ, ఏప్రిల్ 20: ప్రధాని మోదీ పార్టీలకతీతంగా దేశ ప్రజలందరికీ మౌలిక సదుపాయలు కల్పిస్తున్నారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో వివిధ కుల సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశం మరింతగా అభివృద్ధి చెందాలంటే మరోసారి మోదీని ప్రధాని చేయాలని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకెళ్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఆనంద్‌గౌడ్, నందకిశోర్‌యాదవ్, సి. వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం ఎన్నికల ప్రచారం

శనివారం సాయంత్రం నానల్‌నగర్, టోలిచౌకి తదితర ప్రాంతాలలో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీతర పున కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. –మెహిదీపట్నం ఏప్రిల్ 20

పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం తప్పదు

గుజ్జ సత్యం

కాచిగూడ, ఏప్రిల్ 20: హక్కుల కోసం బీసీలందరు ఉమ్మడిగా పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశ జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నారని, కేంద్రం కులగణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీప్రభుత్వానికి గుణపాఠం తప్పని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీలకు ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయం జరడంలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి వేలాది మందితో రాజ్యసభ సభ్యుడు, బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

నేడు అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిచయ సమావేశం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 20 : డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం విద్యార్థులకు రేపు ఉదయం 11 గంటలకు పరిచయ కార్యక్రమాన్ని నాంపల్లి ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు అభ్యాసక సహాయ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి. వల్లి సౌభాగ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ తరగతులు, పరీక్షలు, ప్రాక్టికల్స్ గురించి వివరిస్తామని అన్నారు.

23న సీల్‌వెల్ సుస్వరాలు- ఉగాది పురస్కారాలు

రవీంద్రభారతి,ఏప్రిల్ 20 : సీల్‌వెల్ కార్పొరేషన్-శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటల వరకు రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో సీల్‌వెల్ సుస్వరాలు-పలువురి పాత్రికేయులకు ఉగాది పురస్కారాలను బహూకరించనున్నట్లు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ బొక్క భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆమని సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సభా అధ్యక్షుడు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, అవార్డు కమిటీ చైర్మన్ డా.మహ్మద్ రఫీ, హాజరై పలువురు ఉత్తమ పాత్రికేయులకు ఉగాది పురస్కారాలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీక్షకులు విజయవంతం చేయాలన్నారు. అనంతరం నవరస గాయని ఆమని బృందంచే సీల్‌వెల్ సుస్వరాలు సినీగీతాల కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

ఎల్‌అండ్‌టీ స్తంభాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. కేసు నమోదు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 20 : ఆర్టీసీ బస్సు ఎల్‌అండ్‌టీ స్తంభాన్ని ఢీ కొట్టిన ఘటన అఫ్జల్‌గంజ్ పరిధిలో జరిగింది. ఎస్ఐ జగదీశ్ కథనం ప్రకారం... అఫ్జల్ గంజ్ నుంచి బోరబండ వెళ్లే 9వై/ఎఫ్ బస్ డ్రైవర్ భూమయ్య అఫ్జల్‌గంజ్ బస్ స్టాపు నుంచి సీబీఎస్ వైపు అతి వేగంగా బస్సును నడుపుతూ సెంట్రల్ లైబ్రరీ ముందు డివైడర్ వద్ద ఉన్న ఎల్‌అండ్‌టీ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో నాలుగు కెమెరాలు, కాండి లివర్‌లు, ఎలక్ట్రికల్ బాక్స్, జంక్షన్ బాక్స్ ఇతర వస్తువులు దెబ్బతిన్నాయని తెలిపారు. సైట్ ఇంజినీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తకావిష్కరణ

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

విజ్ఞాన కేంద్రంలో 'ప్రస్తుత పరిస్థితులలో పరిశోధక సంస్థల పాత్ర' అనే అంశం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి మాట్లాడారు. అనంతరం అనువాద పుస్తకాలు 'అష్ట వంకరల నవ భారతం', ప్రబీర్ పుర్కాయస్థ ' అలుపెరగని పోరాటం' పుస్తకాలను ఆవిష్కరించారు. హైకోర్టు అడ్వికేట్ జి.విద్యాసాగర్ అధ్యక్షతన వహించిన ఈ సెమినార్‌లో రిటైడ్ ఎప్‌సీ హుస్సేన్, వేదిక కన్వీనర్ కె.పార్థసారధి,

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సుందరయ్య

తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీహెచ్ మౌనదీక్ష

● నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన దానం నాగేందర్

వీహెచ్ చేత దీక్ష విరమింపజేస్తున్న దానం నాగేందర్

అంబర్‌పేట, ఏప్రిల్ 20 : బీజేపీకి అనుకూలంగా మాట్లాడినట్లు ఎవరో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు సీరియస్ అయ్యారు. ఆ వార్తలను ఖండించారు. అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ తన ఇంటి వద్ద శనివారం మౌన దీక్ష చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మౌనదీక్షలో కూర్చున్నారు. ఆయనకు మద్దతుగా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆర్. లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, లక్పతి యాదగిరిగౌడ్, కట్టెల సుభాష్, పి.నారాయణస్వామి, జె.సత్తిబాబు, పి.వెంకటేశ్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, కోటం అనిల్‌కుమార్, రావుల సుధాకర్, జి.శ్రీధర్‌గౌడ్, రామ్మోహన్‌రావు తదితరులతో ఆయన దీక్ష చేపట్టారు. మధ్యాహ్నం మూడు గంటలకు దానం నాగేందర్ వచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. తనను ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జి.యాదగిరి

భౌతిక, గణిత శాస్త్ర పురోగతిపై సదస్సు

ముషీరాబాద్, ఏప్రిల్ 20: వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక, గణిత శాస్త్రలలో పురోగతులు అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల సదస్సు శనివారం ముగిసింది. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై రూపొందించిన పరిశోధక పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.యాదగిరి, రీవిజనల్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్, ప్రొఫెసర్ ఎం.ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య, అనితా అబ్రహం, జె. చిన్నబాబు, మల్లీశ్వరి, విజయనిర్మల, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆభయాంజనేయ ఆలయ కమిటీ చెల్లదు

సమావేశంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

ముషీరాబాద్, ఏప్రిల్ 20: ఇటీవల ఏర్పాటు చేసి రాంనగర్ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక చెల్లదని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనునాయుడు, ట్రెసరర్ నరహరి, ఉపాధ్యక్షుడు రమేశ్ తెలిపారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు త్వరలోనే అందరి ఆమోదంతో కొత్తకమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కమిటీలోని కీలక పోస్టులలో ఉన్న సభ్యులను కాదని, జాయింట్ సెక్రెటరీ సార ధ్యంలో ఏర్పాటు చేసిన కమిటీని తాము అంగీకరించబోమని అన్నారు. హనుమాన్ జయంతి తరువాత సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

● పట్టుబడిన ఒక విటుడికి రిమాండ్
ముగ్గురు ఉగాండ దేశ మహిళలను కోర్టు అనుమతితో తిరిగి ఉగాండాకు పంపివేత

వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ గంగాధర్

అంబర్‌పేట, ఏప్రిల్ 20: వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విటుల(కస్టమర్లు)కు కావాల్సిన ఇతర దేశ మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ గృహంపై నల్లకుంట పోలీసులు దాడి చేశారు. ఉగాండ దేశానికి చెందిన ముగ్గురు మహిళలను రిస్క్యూ చేశారు. ఒక కస్టమర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతని నుంచి రూ.17,500, ఒక ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఓయూ ఏసీపీ జగన్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ బి.జగదీశ్వర్‌రావులతో కలిసి ఈస్ట్‌జోన్ డీసీపీ గంగాధర్ శనివారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. ఉగాండ దేశానికి చెందిన కెయిన్ అనే వ్యక్తి లొక్యాంటో అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. ఈ వెబ్‌సైట్‌లో ఉగాండ దేశానికి చెందిన మహిళల ఫొటోలు పెట్టి కస్టమర్లను ఆకర్శిస్తాడు. కస్టమర్లు సంప్రదించిన వెంటనే వారికి వాట్సాప్‌లో లొకేషన్ పేర్ చేస్తాడు. అందుకుగానూ డబ్బులు వసూలు చేసేందుకు ఎస్ఎస్ ఇన్వోటెక్ అనే పేరు మీద స్కానర్‌ను క్రియేట్ చేశాడు. ఈ స్కానర్ ద్వారా ఒక్కో కస్టమర్ దగ్గర నుంచి రూ.3వేలు, రూ.5వేలు, రూ.10 వేల చొప్పున వసూలు చేస్తాడు. కస్టమర్ల నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు వచ్చిన వెంటనే అతని కమీషన్ తీసుకొని మిగతా డబ్బులను ఆ మహిళలకు లేదా వారి కుటుంబ సభ్యులకు పంపిస్తాడు. ఇందులో భాగంగానే ఉగాండ దేశానికి చెందిన అచన్ విక్టోరియా(బట్టలు విక్రయించేందుకు), నకవుకి అన్నిట, నలుయిండ సరా అనే ఇద్దరు మహిళలు హెయిర్ డ్రెస్సెర్స్ పేరుతో ఇండియాకు బిజినెస్, మెడికల్ వీసాపై వచ్చారు. మొదట ముంబాయిలో ఆ తర్వాత కెయిన్ అనే వ్యక్తి సూచన మేరకు హైదరాబా